# తాలిపేరుకు భారీగా వరద నీరు

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చర్ల, జూలై 18 (మనం న్యూస్):** ఎగువ ప్రాంతంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి భారీగా వరదపోటెత్తింది. తాలిపేరు పూర్తి స్థాయి సామర్థ్యం 7.3లక్షల క్యూసెక్కులు కాగా అధికారులు ఒక అడుగు మేర 15 గేట్లను ఎత్తి 9493 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి విడుదల చేశారు. ఛత్తీస్గఢ్ నుంచి చింతవాగు, రోటెంత వాగుల నుండి తాలిపేరుకు వరద వేగంగా ప్రవహిస్తున్నది .తాలి పేరుకు అనుసంధానమైన చింతవాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ప్రాజెక్టులో గంట గంటకు వరద ఉద్ధ ృతి పెరుగుతోంది. డీఈ తిరుపతి ఆదేశాల 6లో..




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

బుధవారం | 19 | జూలై | 2023 | పేజీలు : 6


# జిల్లాకు రెడ్ అలెర్ట్



### భారీ వర్ష సూచన
### అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి
### రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం, జూలై 18(మనం బ్యూరో) :** వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిందని, భారీ నుండి అతిభారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున జాగ్రత్తగా వుండి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డిపిఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ, పోలీస్ అధికారులతో కలెక్టర్ వర్ష పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం జిల్లాలోని సింగరేణి, కామేపల్లి మండలాల్లో 100 మి.మి. పైగా, రఘునాథపాలెం, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలాల్లో 60 నుండి 100 మి.మి. వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఉరుములు, పిడుగులతో ప్రాణ నష్టం జరుగుతున్నట్లు, వీటి నివారణకు దామిని యాప్ పై డౌన్లోడ్ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. దామిని యాప్ తో పిడుగుల గురించి ముందస్తుగా తెలుసుకొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, పరిస్థితులను ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలన్నారు. పిఆర్, ఆర్ అండ్ బి, ఇర్రిగేషన్ ఇంజనీర్లు సంబంధిత తహసిల్దార్లతో టచ్ లో వుండాలన్నారు. ఇర్రిగేషన్ ఏఇ లకు వారి వారి పరిధిలోని చెరువులు, కుంటలు, నీటి వనరులపై పూర్తి అవగాహన వుండాలన్నారు. వాగులు పొంగిపొర్లి కల్వర్టుల వద్ద ప్రవాహం అధికమైన చోట రాకపోకలు జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదానికి ఆస్కారం వున్న రహదారిని మూసివేయాలని, రాకపోకలు జరపకుండా భద్రత ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు.

ప్రమాదమున్న చెరువుల వద్ద ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షం లో చేపలు పట్టుటకు వెళ్లకుండా చూడాలన్నారు. లోతట్టు ముంపు ప్రదేశాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా తగుచర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రధాన కార్యస్తానంలోనే ఉంటూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, అదనపు డిసిపి ఏ.ఎస్.సి. బోస్, ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్, ఆర్డీవో సూర్యనారాయణ, ఎస్డీసి దశరథం, ఏసీపీలు, తహశీల్దార్లు, పోలీస్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### అధికారులు అందుబాటులో ఉండాలి
### రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు, జూలై 18 (మనం న్యూస్) :** వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రెండు, మూడు , రోజులపాటు వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ, పిఆర్, పోలీస్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండి చెరువులు కుంటలు పొంగి ప్రవహించే చోటుకు జాలర్లు ప్రజలు, పశువులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో పాత మట్టి గోడలు, తడిసి ఉన్న కరెంటు స్తంభాల వద్దకు పిల్లలను వెళ్లకుండా ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ఆకాశముందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు మరువలేనివి

**- కలెక్టర్ అనుదీప్ ...**

4 లో

# కరెంటుపై రేవంత్ కూతలు మానుకోవాలి

### ఉచిత విద్యుత్ పై వ్యాఖ్యలు అవగాహనారాహిత్యం
### వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్ దే!
### కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం.
### తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ ఎస్ దే!
### రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**ఖమ్మం, జూలై 18(మనం బ్యూరో) :** ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్! అసమర్థ, దుష్టపాలన వల్ల రైతులు అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు.. అయినా బుద్ధిరాలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా రైతుల పట్ల, వ్యవసాయం పట్ల నిస్సిగ్గుగా చేస్తున్న కూతలను రైతులు తిప్పికొట్టాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తొలుత రఘునాథపాలెం మండలం వివి పాలెం గ్రామంలో ప్రాథమిక వరపతి సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల గోడౌన్, షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. అనంతరం రైతు సభలో మాట్లాడారు.. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలని, ఒక గంట కరెంటుతో ఒక ఎకరం పారించవచ్చుని, వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా? కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మూర?ంగా వ్యవహరిస్తు, తప్పుడు ప్రచారాలకు తెరలేపింది అన్నారు. ప్రజలను అయోమయానికి గురిచేస్తు, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని, వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్ ది కాదా అని ప్రశ్నించారు.! అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపం కాంగ్రెస్ ది కదా.. ఈ రోజు ఈ లోపాలకు కారణం, రైతులు కాంగ్రెస్ పాలనలో అరిగోస పడలేదా చెప్పాలన్నారు.. నాడు సాగునీరు అందక, ప్రాజెక్టులు లేక, భూ గర్భ జలాలు అడుగంటి, తాగునీటికి కూడా తల్లడిల్లారని, కరెంటు కష్టాలు, కోతలతో, పవర్ హాలీడేలతో తల్లడిల్లిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, స్టాటర్లు, ఎండిపోయిన పైర్లు కాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఎరువులు, విత్తనాల కొరత, నకిలీలు, సాగునీరు లేక, కరెంట్ రాక అంతా ఆగమాగం ఉండేదన్నారు.రైతులు అత్మహత్యలు చేసుకునే దుర్మార్గ పాలన అనాడు కొనసాగిందని, ఎండాకాలంలో గ్రామాలకు రావాలంటేనే ప్రజాప్రతినిధులు భయపడేవారు అని ఆనాటి పరిస్థితులను మంత్రి రైతులకు వివరించారు. అందుకే 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడారని, ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని, అవగాహన లేని నాయకత్వం, ప్రజలను అయోమయానికి గురి చేసే విధంగా చేస్తున్న వ్యాఖ్యలు చూస్తే, ఆ పార్టీ పని అయిపోయిందని తేలిపోతున్నదని వివరించారు.సిఎం కెసిఆర్ గారు వ్యవసాయాన్ని పండుగ చేశారని, ఇదే దశలో సీఎం కెసిఆర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కాళేశ్వరం వంటి ప్రపంచంలోనే అతి గొప్ప ప్రాజెక్టులు కట్టి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. నేడు సాగునీరు పుష్కలంగా లభిస్తున్నదని, కోతలు లేని, నాణ్యమైన విద్యుత్ నిరాటంకంగా వస్తున్నదని, 6లో..

## జోరు వానలో పంచాయతీ కార్మికుల నిరసన




**దమ్మపేట, జూలై 18(మనం న్యూస్) :** గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 13వ రోజు సమ్మెలో భాగంగా జోరు వానలో నిరసన తెలిపారు. అనంతరం ములకలపల్లి, అశ్వరావుపేట, అన్నపురెడి పల్లి. దమ్మపేట, చంద్రుగొండ మండలాల గ్రామపంచాయతీ కార్మికులుభారీ ప్రదర్శనతో అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ఇల్లును ముట్టడించారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు మాట్లాడుతూ మీ సమస్యల్ని, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని త్వరగా సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో .నియోజకవర్గ జేఏసీ నాయకులు. పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పోదెం వీరయ్య దిష్టిబొమ్మ దగ్ధం



**చర్ల, జూలై 17 (మనం న్యూస్ ) :** బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి అడ్డగోలుగా మాట్లాడుతూ స్థానిక భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య దిష్టిబొమ్మను చర్ల అంబేద్కర్ సెంటర్ నందు మంగళవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, ఉపాధ్యక్షులు పోలిన లంక రాజు, అయినవోలు పవన్ కుమార్, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, కేశవపురం సర్పంచ్ కోరం నాగేంద్ర,ఉప సర్పంచ్ గోసుల మురళి, ఆర్ కొత్తగూడెం మాజీ సర్పంచ్ తూర్రం రవి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, తడికల లాలయ్య,ఎస్.డి. అజీజ్, పోట్రు బ్రహ్మానందరెడ్డి, గోర్ల రాజబాబు,ఏనుటి జనార్ధన్, తోటమల్ల రవి, చర్ల టౌన్ యూత్ బోల్ల వినోద్,చల్ల సంతోష్,నాగేంద్ర వంకాయల వినోద్, సుధీర్,అలవల కృష్ణ,బొల్ల నవీన్, ఆకారపు పవన్, బాలు రామగిరి అరున్, కొంబతిని రాము, మేడబతిన గోవర్ధన్, ముప్పిటి రమేష్, తడికల బుల్లెబ్బాయి, అంబోజి సతీష్, సిద్ది కిరణ్, మేడి నరసింహారావు, సిద్ది సంతోష్, ముత్యాల కిషోర్, తోటమల్ల వెంకట్, నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**భద్రాచలం ,జూలై 18 (మనం న్యూస్ ):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే ప రి ష్క రి ం చా ల ని , గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల 13వ రోజు సమ్మె శిబిరాన్ని సిపిఎం పట్టణ కమిటీ ప్రారంభించింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడి వాళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ నిర్వహిస్తున్న ఈ నిరవధిక సమ్మెలో కార్మికుల ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం గొల్లగూడెంలో వాయిస్ 4 గర్ల్స్



**దమ్మపేట, జూలై 18(మనం న్యూస్) :** మండలంలోని దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజులుగా వాయిస్ 4 గరల్స్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో పెద్ద గొల్లగూడెం భీ వ ఖ డ ం గ వా డె ం అశ్వరావుపేట అనంతారం కావిడి గుండ్ల ఏ జీహెచ్ఎస్ 265 విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశం విద్య యొక్క ప్రాధాన్యతలు. హక్కులు. ఫ్యూచర్ ప్లాన్స్ వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని హెచ్ఎం విజయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా వాయిస్ 4 గర్ల్స్ ప్రోగ్రాం ని పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలను ఎంపిక చేసి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు విద్యార్థినిలు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికుల సమ్మెను తక్షణమే పరిష్కరించాలి

### – సిపిఐ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 19 (మనంప్రతినిధి) :** గత 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల డిమాండ్లను అమలు చేయాలని, సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వై. శ్రీనివాస్ రెడ్డి మరియు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో సాగుతున్న నిరవధిక నిరసన దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగాపారిశుద్ధ్య కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అట్లాగే కనీస వేతనం నెలకు 19,500 ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హత ఉన్న బిల్ కలెక్టర్లను పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తీవ్ర వర్షాకాలంలో గ్రామపంచాయతీలు.. మారుమూల గ్రామాలు పారిశుధ్యంతో ..విష జ్వరాలు దోమలు తో ప్రజల ఆరోగ్యాలు చెడిపోయే ప్రమాదం ఉందని కాబట్టి తక్షణమే గౌరవ ఎమ్మెల్యేలు ,ఎంపీలు, రాష్ట్ర మంత్రులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని వారు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులకు సిపిఐ ...అఏఐటిసి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు హామీ ఇచ్చారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

### పి.వై.ఎల్ రాష్ట్ర నాయకులు వాంకుడోతు మోతిలాల్



**ఇల్లందు, జూలై 18 (మనం న్యూస్):** ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీ అల్లూరి సెంటర్లో మంగళవారం పి వై ఎల్ రాష్ట్ర నాయకులు వాంకుడు మోతిలాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా రాత్రిపూట వర్షాలు కురుస్తూ ఉండడం మంగళ వారం నుండి ఉదయం 8 గంటల నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమరారం ప్రభుత్వ ఆసుపత్రి వరకు ప్రదర్శన నిర్వహించి వైద్య అధికారికి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉండటంతో చెత్తా చెదారం పేరుకుపోయి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విరమింపచేసేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోచారం సర్పంచ్ శీను, బోయ తండా సర్పంచ్ బానోత్ సంతు, పి వై ఎల్ జిల్లా నాయకులు జోగ కృష్ణ ,మాలు, తారాచంద్,రవి, మండల నాయకులు నాగేష్, సునీల్, రామ్ చంద్ పాల్గొన్నా

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి, జూలై 18 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవలే వివిధ పాఠశాలకు బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, సీఆర్పీ వీరన్న, ఉపాధ్యాయులు అశోక్, వెంకన్నలను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన అనది కాలంలోనే పాఠశాలతో, పాఠశాల సిబ్బందితో, పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో చక్కటి అనుబంధాన్ని ఏర్పడిందని బదిలీలో భాగంగా వేరే పాఠశాలకు వెళ్తున్నప్పటికీ ఇక్కడి అనుబంధాలు ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులువై నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎర్రయ్య, కిషన్, రాంబాబు, వసంతరావు, జోగయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జోగ రాంబాబు, నరేష్. రాంబాబు. సత్యనారాయణ. సమ్మక్క, కవిందర్, బాలు, వీరన్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యూఎస్ పిసి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయండి




**ఎర్రుపాలెం,జూలై18(మనం న్యూస్):** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ యూఎస్పిసి ఆధ్వర్యంలో దశల వారి పోరాటంలో భాగంగా మండల కేంద్రంలో జరిగే ర్యాలీని జయప్రదం చేసి మండలంలోని ఉపాధ్యాయులందరూ ఈ ర్యాలీలో పాల్గొనాలని యూఎస్పిసి మండల కమిటీ డిమాండ్ చేసింది. మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2023 జూన్ 30తో తెలంగాణ మొదటి పి ఆర్ సి గడువు ముగిసినందున వెంటనే నూతన పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని ,సిపిఎస్ ను రద్దు చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులకు బదిలీలు ,పదోన్నతులు వెంటనే కల్పించాలని, కేజీబీవీ మరియు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, భాష పండితులు ,వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నుండి మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమై ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయాలని యూఎస్పిసి మండల కమిటీ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా మంగళవారం ఎర్రుపాలెం ఉన్నత పాఠశాల నందు ర్యాలీ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుమోలు కోటేశ్వరరావు ,బండారు నాగరాజు, హనుమంతరావు, ముత్తయ్య, బావ్ సన్, కంచర్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సైదారావు, సుబ్బరామరాజు, పుష్పవతి, వీరన్న, భాస్కర్, కృష్ణ ప్రసాద్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా శీతల భవాని వేడుకలు



**మధిర,జూలై18(మనం న్యూస్):**మండల పరిధిలోని వంగవీటి గ్రామంలో బంజారాల ఆధ్వర్యంలో వైభవంగా సాంప్రదాయాలతో శీతల భవాని పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల భవాని పండుగ ఆవశ్యకతను వారు వివరించారు.నేడు ప్రపంచ చరిత్రలో చూసినట్లయితే బంజారాల యొక్క సాంప్రదాయాలు పూర్తిగా ప్రకృతిని ఆధారంగా చేసుకుని ముడిపడి ఉన్నాయి. తరతరాలుగా సింధు నాగరికత నుండి నేటి వరకు బంజారాల యొక్క ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు ప్రత్యేకమైనది. ప్రకృతి ఆధారంగా తరతరాలుగా తండాలను ఏర్పాటు చేసుకొని బంజారాలు తమ మనుగడను కొనసాగిస్తున్నారు. ఇందుకోసం అటవీ దగ్గరగా భూమి, నీళ్లు, మరియు పశు సంపదను అభివృద్ధి చేసుకుంటూ ఇతరుల దాడుల నుండి తమ సంస్కృతిని, సాంప్రదాయాలను, ఆచార అలవాట్లు, కట్టుబాట్లను కాపాడుకుంటూ తమ సొంత వనరులపై ఆధారపడి తండా సమాజాన్ని ఏర్పరచుకున్నారు. గిరిజనుల సంస్కృతి పూర్తిగా సమాజానికి దూరంగా ఉంది. గోర్ బోలి అనే ఒక ఆయుధం తోటి నేడు బంజారా లు వారి యొక్క ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నారు. బంజారాల యొక్క పండగలు, పెళ్లిళ్లు సాంప్రదాయ దుస్తులు వేషధారణ ఆహారపు అలవాట్లు పంచాయతీలు వారి రంగులు జీవన విధానము పూర్తిగా అడవిపై ఆధారపడి ఉంటాయి. రాజులు, సంస్థానాలు పాలిస్తున్న రోజులలో వీరికి భూమి దక్కలేదు అడవి కొండ, వాగులను, ఆసరా చేసుకొని జీవనం సాగించారు. ఎప్పుడైతే 17 శతాబ్దంలో అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ తండాలో జన్మించిన సేవాలాల్ మహారాజ్. బంజారాలను తిరిగి ఒక తాటిపై తీసుకువచ్చి బంజారాలను చైతన్యపరచడం కోసం తండా, తండా తిరిగి మన ఆచార వ్యవహారాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా వివరించుకుంటూ,వేదాలు, మంత్రాలు తండాలలో లేవు పూర్వకాలం నుండి తండాలలో దేవుళ్ల గుడి, గోపురాలు కట్టి పూజించే సాంప్రదాయం లంబాడీలకు అంతగా లేదు, పంట కోసేముందు విత్తనం వేసేటప్పుడు రాళ్ళను కడిగి పసుపు, కుంకుమ రాసి మొక్కులు తీర్చుకునేవారు.

**శీతల భవాని పండుగ ప్రత్యేకత**

శీతల భవాని పండుగ ప్రపంచం వ్యాప్తంగా నివసిస్తున్న బంజారాలు వారి సంస్కృతి, సాంప్రదాయాలకు ఉత్పత్తికగా నిలిచే పండుగగా కోలుచుకోవడం జరుగుతుంది. ఇలాంటి పండుగ ప్రపంచంలో ఎక్కడా చూసినా మనకు కనిపించదు. ఈ పండగ బంజారాల యొక్క ఐక్యతను చాటి చెపుతుంది.పంట పొలాలు సాగు చేసే క్రమంలో తొలిసారిగా శీతల పండగ ప్రారంభమవుతుంది. హిందూ పండుగలో ఉగాది తొలి పండుగ ఎలా ఉందో. అలాగే శీతల భవాని పండుగ బంజారాల యొక్క మొదటి పండుగ. ఈ పండుగను వివిధ తండాలలో ఆ తండా ప్రజల పెద్ద మనుషులంతా కలిసి ఆషాడ మాసంలో ఒక మంగళవారం ఎంచుకొని పండుగను జరుపుతారు ఇలా ప్రతి సంవత్సరము కేవలం మంగళవారం రోజు మాత్రమే జరపటం ఈ పండుగ యొక్క ప్రత్యేకత ఆనవాయితీ. లంబాడీల పండుగలలో మొదటిది ప్రధానమైనది దాటుడు, శీతల పండుగ. తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ప్రతిష్టించి పురుషులంతా నంగారా వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు ,మేకలతో. మహిళలు, యువతలు బోనాలతో ఆడుతూ, పాడుతూ ఈ పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారు.లాప్సి పాయసం సమర్పిస్తారు కోళ్లు, మేకలను బలి ఇచ్చి వాటిని పైనుండి పశువులను దాటిస్తారు అలా చేయడం వల్ల పిల్లజల్లా ఆరోగ్యంగా ఉంటారని పాడిపంటలు బాగా పండుతాయి అని బంజారాల యొక్క నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్దమనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం బంజారాల ఆచారం. ఎక్కువ పశువు సంపద వృద్ధి చెందాలని తండా ప్రజలందరినీ దేవత చల్లగా ఉండేలా దీవించాలని పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలని, ప్రజలకు కలరా, విష జ్వరాల బారిన పడకుండా ఉండటం కొరకు బంజారాలో అత్యంత నిష్టతతో కొలుచుకునే పండుగ శితుల భవాని పండుగ. సీతల భవాని పండుగను జరుపుకుంటున్నటువంటి యావత్ ప్రపంచంలోనే బంజారాలందరికీ శీతల భవాని పండుగ శుభాకాంక్షలను వంగవీడు బంజారాలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మెకు మద్దతుగా అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

### సిఐటియు మండల కన్వీనర్ వీరన్న



**తిరుమలాయపాలెం, జూలై 18 (మనం న్యూస్)** ః తిరుమలాయపాలెం మండలంలో గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మె 13వ రోజు చేరుకున్న సందర్భంగా మండలంలో ఉన్నటువంటి వివిధ పార్టీ రాజకీయ నాయకులతో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికిజడ్పిటిసి బెల్లం శీను, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఇఫ్టూ జిల్లా నాయకులు గోసు పుల్లయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల అధ్యక్షులు గొర్రెపాటి రమేష్. పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు గోకినపల్లి సరోజన, సిపిఐ ఎంఎల్ చంద్రన్న వర్గం తిమ్మిడి హనుమంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్ , గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీర కిషన్ నాయక్, పాలేరు నియోజకవర్గం గిరిజన సంఘ నాయకులు గుగులోతు నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యొక్క న్యాయమైన కోరికలను వెంటనే అమలుపరిచి వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. సిఐటియు మండల కార్యదర్శి వసపొంగు వీరన్న మాట్లాడుతూ గత 13 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందన్నారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ జేఏసీ నాయకులు మహమ్మద్ పాషా ఎస్కే బషీర్ మీగడ సైదులు గంట రాజు సుంచు ఎల్లయ్య జిల్లా ఉప్పలయ్య పుల్లయ్య గురవయ్య మదర్ రాము సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల అర్థనగ్న ప్రదర్శన



**నేలకొండపల్లి, జూలై 18(మనం న్యూస్)** ః గత 13 రోజులుగా జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో మంగళవారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో వినూత్నంగా అర్థనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గట్టిగా నినదించారు. అనేక ఏళ్లుగా అరకొర వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న తమకు కనీస వేతనాలు చెల్లించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకుంటే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే రహమతుల్లా, ఎం వెంకటేశ్వర్లు, పి బాబు, వి అనిత, ఎస్కే మస్తాన్, జార్జి, సైదులు, బి అరుణ, ఎం అనూష, వి నాగరాజు, వీరబాబు, బుచ్చి రాములు, బి బాబు, బి వెంకటేశ్వర్లు, టి వీరయ్య, బి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అటవీ హక్కుల చట్టం ప్రకారం

## పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

### నేడు మాణిక్యారంలో న్యూ డెమోక్రసీ ముఖ్య నాయకుల సదస్సు

### జూలై 22 నుండి 30 వరకు జీప్ జాతా – జులై31నభద్రాచలంలోప్రదర్శన,సభ

### ఎన్ డి నేత ఆవునూరి మధు



**ఇల్లందు, జూలై 18 (మనం న్యూస్)** ః ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ పోడు భూముల కోసం దరఖాస్తు చేసుకున్న 11 లక్షల 50 వేల మంది పోడు సాగుదారులందరికీ పట్టాలిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించాడనీ, కేవలం4 లక్షల ఎకరాలకు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నాడని విమర్శించారు. ఎన్నో దశాబ్దాలుగా ఏజెన్సీలో ఆదివాసి, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు వేలాదిమందికి పట్టాలివ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశాడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యంగా గిరిజనులను గిరిజన ఇతరులను ప్రలోభాలకు గురిచేసి గెలుపు కోసం కుక్కలకు బిస్కెట్లు వేసిన చందంగా నాలుగు లక్షల ఎకరాలకు పట్టాలిచ్చి మిగతా వారిని ప్రలోభాలకు గురి చేయడానికి ఇది ఒక వ్యూహంగా వర్ణించారు. ఇదే సమయంలో దళిత బంధు అనేక రకాల స్కీములను ఓట్లు రాబట్టుకోవడానికి తన శక్తి వంచన లేకుండా ప్రజల కు గారడీ చేసి మాయ జాలంతో ఓట్లు దండుకోవాలని చేస్తున్న నాటకమేనని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలన్నారు. పోడు భూములను గుంజుకొని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేసే కుట్రదాగి ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వ ఈ మోసపు విధానాలను ప్రజలు అర్థం చేసుకొని పోడు భూముల పట్టాలకై పేదలందరూ ఐక్యంగా ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావలసిందిగా కోరారు. పోడు సాగుదారులందరికీ రైతుబంధు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19న మాణిక్యారంలో సదస్సు నిర్వహిస్తున్నామని, జూలై 22 నుండి 30 వరకు జీపుజాత, 31న భద్రాచలంలో ప్రదర్శన సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, ఎంపీటీసీ ఈసాల పాపక్క, సర్పంచులు చింత రజిత, వాంకుడోతు శీను, బానోతు సంతు, మోకాళ్ళ కృష్ణ, నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, కోడి శ్రీరాములు, రామిటంకి అంజన్న, చింత నరసింహారావు, జోగా కృష్ణ, మూడు మాలు తదితరులు పాల్గొన్నారు.

## వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్లో మాక్ పోలింగ్



**ఖమ్మం, జూలై 18(మనం న్యూస్)** ః స్థానిక వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలోని విద్యార్థులు తరగతి లీడర్ కోలీడర్ ఎంపికలో భాగంగా మాక్పోలింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, నీలిమ, శ్రీధర్‌రావు అతిధులుగా హాజరయ్యారు. విద్యార్థులలో నిజాయితీతో కూడిన నాయకత్వలక్షణాలు, బాధ్యతాయుతమైన సమాజంలో మంచి విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దబడటానికి విద్యార్థులు భవిష్యత్తులో ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో, మంచి నాయకుడిని ఎన్నుకొనుటకు రహస్యపద్ధతి ఎలా తోడ్పడుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యదేశమైన మన భారతదేశంలో పౌరులు ఎలా ఉండాలి అని తరగతిగది నుండి మంచి పౌరులను తీర్చిదిద్దటానికి ఈ మాక్ పోలింగ్ విధానం ఎంతో మంచి ఆలోచన అని వివరించి మాక్ పోలింగ్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. గోపాలకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు అనుమతులు జారీ పట్ల సండ్ర హర్షం

**సత్తుపల్లి టౌన్, జులై 18 ( మనం న్యూస్ ) :** వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో మండలంలోని నిరుపేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యను అందజేయాలనే దృఢ సంకల్పంతో రాజ్యసభ సభ్యులు బండి పారసాధ రెడ్డి వారి మాతృమూర్తి బండి సోమకాంతమ్మ పేరుతో నిర్మాణం చేపడుతున్న జూనియర్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులను జారీ చేయటం పట్ల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమై వెనకబాటుకు గురైన, ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్య సత్తుపల్లి కావడంతో, అందుబాటులో మండలంలో విద్యను అందించేందుకు జూనియర్ కళాశాల నిర్మాణాన్ని చేపట్టిన రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి కి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే వారు దాతృత్వంతో సొంత నిధులతో సత్తుపల్లిలో నిర్మాణం చేపడుతున్న గ్రంథాలయం, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు.



## కాంగ్రెస్ ఎస్సీ సెల్‌ను బలోపేతం చేయాలి జిల్లా ఛైర్మన్ బొడ్డు బొందయ్య

**సత్తుపల్లి టౌన్, జులై 18 ( మనం న్యూస్ ) :** మంగళవారం సత్తుపల్లీ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశం సత్తుపల్లి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య హాజరై మాట్లాడుతు సత్తుపల్లి నియోజకవర్గలో అన్ని మండల లో గ్రామ స్తాయి నుండి ఎస్సీ సెల్ బలోపేతం చేయాలని గ్రామ ఎస్సీ సెల్ కమిటీలు మండల కమిటీ ఎస్సీ సెల్ పూర్తిస్థాయి లో నిర్మాణం చేయలని ఎస్సీ విభాగాన్ని సి ఎల్ పి నాయకులు భట్టి విక్రమార్క నాయకత్వం లో పటిష్ట పర్చాలని, మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రసశేఖర్ సలహాలు సూచనలాతో నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి భవిష్యత్లో జిల్లా లో ఎస్సీ సెల్ సదస్సు ఉంటుంది కావునా ప్రతి మండల చైర్మన్ లు కమిటీలు పూర్తి చేయాలని అలాగే భట్టివిక్రమర్క్ పాద యాత్ర ముగింపు సభ ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సభలో పొంగులేటి శ్రీవాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరటం కూడా మంచి పరిణామం అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొందూరు కిరణ్, మండల చైర్మన్ లు వేంసూరు సురేష్, వెంకటేశ్వర్లు పెనుబల్లి కాంతారావు, కృష్ణ అశోక్, సత్తుపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రావు, బీర అబ్బులు రవీందర్, నాయకులు ఉదయ్, నాగభూషము, ఇశ్రాయేల్, పేదవీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పువ్వాడ చేతుల మీదుగా కుట్టు మిషన్ల పంపిణీ

### కార్యక్రమం నిర్వహించిన కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు

**ఖమ్మం, జూలై 18(మనం న్యూస్):** 16వ డివిజన్ మహిళా మణులకు 5 లక్షల విలువ గల కుట్టు మిషన్లు పంపిణీ నిర్వహిస్తూ, తమ సొంత ఖర్చులతో 81 మిషన్లను డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, 21వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ళ నిరీషా అంజిరెడ్డి, నాగబత్తిని ట్రస్ట్ నాగబత్తిని ప్రసాద్- నీరజ తదితరులు మంత్రి



పువ్వాడ అజయ్ కుమార్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్లు అందుకున్న మహిళామణులు సంతోషం వ్యక్తం చేస్తూ, కోలాహలంగా కార్యక్రమంలో పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఇటీవల డివిజన్ యందు కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ఎన్‌జిఓ సంస్థతో అగ్రహారం,కొత్త కాలని ప్రాంతాలలో కుట్టు మిషన్ ట్రైనింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఉచితంగా శిక్షణ పొందిన లబ్ది దారులకు మంగళవారం తమ వంతుగా సహాయం అందిస్తూ సొంత ఖర్చులతో మిషన్లను అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఆకుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, జూలై 18(మనం బ్యూరో):** శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం డిపిఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు ఏర్పాటుచేసిన బూత్ స్థాయి అధికారులు, ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, అందరూ బూత్ స్థాయి అధికారులు గరుడ యాప్ ను ఉపయోగించే విధంగా చూడాలని ఆయన తెలిపారు. ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్ లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మి. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు. అనాథలు, ఒంటరి, కూలీ



కొసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు, వృద్ధుల కొరకు ర్యాంపులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ఖచ్చితంగా కల్పించాలని అన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ పై, బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ఆర్-2023 పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఎస్డీసి దశరథం, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమీషనర్ మల్లీశ్వరి, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు మరువలేనివి

### - కలెక్టర్ అనుదీప్
### - ఎన్నో మధురమైన జ్ఞాపకాలు, అనుభూతులతో వెళ్తున్నా
### - తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిది




**భద్రాద్రి కొత్తగూడెం జూలై 19 (మనం ప్రతినిధి) :** జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో హైదరాబాద్ కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్నందున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో మధురమైన జ్ఞాపకాలు, అనుభూతులతో వెళ్తున్నట్లు చెప్పారు. ఈ జిల్లా ఇచ్చిన మధురానుభూతులు మరువలేనివని చెప్పారు. 2019లో శిక్షణా కలెక్టర్ పోస్టింగ్ ఇచ్చారని, చాలా దూరం వచ్చారని అనుకున్నానని చెప్పారు. నాలుగు సంవత్సరాల్లో ఎన్నో నేర్చుకున్నానని, రజత్ కుమార్ సైని, ఎంవి రెడ్డి ల దగ్గర పని చేయడం నాకు చాలా ఉపయోగపడినట్లు చెప్పారు. క్లిష్టమైన సమస్యలు వచ్చినపుడు జే.సి సలహాలు, సూచనలు ఉపయోగపడ్డాయని చెప్పారు. పోడు సమస్య పరిష్కారానికి పిఓ, డిఎఫ్ ఓ సహకారం మరువలేనిదని చెప్పారు. ఎస్పిలు వినీత్, సునీల్ దత్ సహకారం కూడా మరువలేనిదని చెప్పారు. విధుల నిర్వహణలో సిబ్బంది అద్భుతంగా పని చేశారని చెప్పారు. ఎన్నో సంవత్సరాలు సమస్యలు పరిష్కరించబడినట్లు చెప్పారు. సైనికుల్లా చాలా అద్భుతంగా పని చేసారని చెప్పారు. వాళ్ళ పని కాకపోయినా బాధ్యతగా పని చేశారన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయం తో పని చేసారని చెప్పారు. గోదావరి వరదల్లో బాగా చేసారని చెప్పారు. మారు మూల జిల్లాకు అవార్డులు తెచ్చిపెట్టారని చెప్పారు. మున్సిపల్లో అబ్బుతమైన పనులు చేసి పట్టనాన్ని హరిత శోభతో నింపారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, పరిశ్రమ ల సహకారం అందించి మంచి మంచి పనులు చేసినట్లు చెప్పారు. మీడియా సహకారం చేసిన మంచి పనులు గుర్తించి ప్రజలకు సమాచారం అందించారని అభినందించారు. మౌళిక సదుపాయాలు గణనీయంగా పెంచారని చెప్పారు. సమర్థవంతంగా పని చేయుటలో మీ అందరి సహకారం మరువలేనిది చెప్పారు. మా సతీమణి నా దిక్సూచి లా భార్య కంటే ఎక్కువగా స్నేహితురాలిగా సహకారం అందించారని చెప్పారు. నా కొడుకు మన్యం బిడ్డేనని చెప్పారు. తల్లితండ్రులు నేర్పిన సిద్ధాంతాలు అవే గైడ్ ఉపయోగపడుతున్నాయని చెప్పారు. భద్రాద్రి రాముడు కి ఎప్పటికి రుణ పడి ఉంటానని చెప్పారు. పరిపాలనలో ఓనమాలు నేర్పిన ఈ ప్రాంతానికి ఎల్లపుడు రుణ పడి ఉంటామని చెప్పారు.

## సీఎం దృష్టికి తీసుకువెల్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### -ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు జూలై 18 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలో గ్రామ పంచాయతీల మల్టీ పర్పస్ వర్కర్స్ జీతాలు పెంచాలని మంగళవారం జేఏసీ సంఘాల యూనియన్ నాయకులు, మల్టీపర్పస్ వర్కర్లు ఇల్లందు బస్టాండ్ నుండి పాత బస్టాండ్ జగదాంబ సెంటర్ల గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా ప్రదర్శనగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు తరలివచ్చి ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.వినతి పత్రాన్ని అందుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుగా ముందు నుండే అన్ని వర్గాలగురించిఆలోచించారన్నారు. స్వరాష్ట్రం సాధించాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా సీఎం కేసీఆర్ పరిపాలిస్తున్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తూ దేశంలోనే అత్యుత్తమ పరిపాలనతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలు



అందిస్తున్న రాష్ట్రంగాకీర్తించబడుతుందన్నారు. మీ సమస్యలను ప్రతిదీ కూడా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కి మల్టీపర్పస్ వర్కర్లు చప్పట్లు కొట్టి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీ పర్పస్ వర్కర్లతో పాటు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమైన ఆయకట్టు

## 654 ఎకరాలకు 273 ఎట్లయింది? 381 ఎకరాల జాడ ఎక్కడ...? లెక్క తేల్చని అధికారులు





**కల్లూరు, జూలై 18( మనం న్యూస్):** సంవత్సరాల తరబడి సమస్యల వలయంలో సంగారెడ్డి చెరువు. ఆక్రమణకు గురైనదని రైతుల ఆవేదన, అధికారుల పరిశీలన. సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడేనే అన్నట్లు ఉంది. సందట్లో సడేమియాలా చెరువు పై కన్నేసిన వారు మాత్రం వారి పని వారు చేసుకుంటూనే పోతున్నారు. పాత చింతకాయ పచ్చడిలా రైతులు అధికారులను అడగడం అధికారులు పరిశీలిస్తానడం సరా మామూలే అయింది. 118 ఎకరాల విస్తీర్ణంతో 1600 మీటర్లు కట్ట పొడవు 80 మీటర్ల అలుగు రెండు తూములు కలిగి 654.38 ఎకరాల ఆయుకట్టుతో సుమారు 650 రైతులకు సాగునీరు అందిస్తుంది. కానీ సంగారెడ్డి చెరువు పై ఇప్పటికే మూడు కేసులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు మిషన్ కాకతీయ పథకం ద్వారా కోటి నాలుగు లక్షలు మంజూరు చేస్తే 2016 సంవత్సరంలో 14137 నెంబర్ తో, తూములు ద్వారా చెరువులో నీరు సక్రమంగా అవసరానికి తగ్గట్టు వాడుకునేందుకు తూముల నిర్మాణానికి 2017లో లక్షల రూపాయలు మంజూరు చేస్తే మునక పట్టాదారులు కోర్టులో వేసిన పిటిషన్ నెంబర్ 6466 తో నిర్మాణాలు నిలిచిపోయాయి. 2019 సంవత్సరంలో కలెక్టర్ నిధుల నుంచి ఆరు లక్షల రూపాయలు అలుగు నిర్మాణాలకు మంజూరు చేశారు. కానీ 28850 పిటిషన్ తో అలుగు నిర్మాణం జరగకపోవడంతో చెరువుకు గండులు పడి నీళ్లు నిలవక నీటి కోసం రైతులు అలమటిస్తున్న పరిస్థితి. 2016 సంవత్సరంలో 21 మంది మునక పట్టాదారులు వేసిన పిటీషన్ తో చెరువు అభివృద్ధికి గండిపడింది. సంగారెడ్డి చెరువు కింద 654. 38 ఎకరాల ఆయకట్టు కలదని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా 2016 -17 సంవత్సరంలో సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 273.26 ఎకరాలు మాత్రమే ఆయకట్టు కలదని అధికారులు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మిగతా 381.12 ఎకరాల ఆయకట్టు ఏమైనట్టు? అలుగు కల్లూరు కు చెందిన సర్వేనెంబర్ 1005, లక్ష్మీపురానికి చెందిన సర్వేనెంబర్ 163 లో ఉంటే మునక పట్టాదారులు 1007,1014 సర్వే నెంబర్ లతో 2020 జనవరి 9 న పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. తప్పుడు సర్వే నెంబర్ లతో పిటిషన్ దాఖలు చేయడమే కాకుండా అప్పటికి మునక పట్టాలు కావడంతో అలుగు నిర్మాణం జరిగిన జరగకపోయినా మునిగిపోతాయని రైతుల శ్రేయస్సుకోసం పిటిషన్ రద్దు చేయాలని యన్ యస్ పి ఈ ఈ హైకోర్టులో 2022 జూలై 5వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు .

**ఏమి జరిగిందో మిగతా కథ లో....**

# ఇక 'పేట'లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం

## రూ.150 కోట్ల వ్యయంతో నిర్మాణానికి సన్నాహాలు

## నేడు పనులు ప్రారంభం

## ఎంఎల్ఏ మెచ్చాకు ఆయిల్‌ఫెడ్ ఆహ్వానం



**దమ్మపేట, జూలై 18(మనం న్యూస్):** అశ్వారావుపేటలో మరో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగనుంది. నిర్మాణ పనుల ప్రారంభోత్స వానికి రావాల్సిందిగా దమ్మపేట మండలం తాటిసుబ్బన్న గూడెం గ్రామంలోని ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావును ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామ కృష్ణ మంగళవారం ఆహ్వానించారు. ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ రాష్ట్రానికే అశ్వారావుపేట ఆదర్శంగా నిలిచింది. రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అశ్వారావుపేట లో మరో ఫ్యాక్టరీ నిర్మాణం కోసం 150 కోట్లు మంజూరు చేయించారు. 19న అశ్వారావుపేటలో 37 కోట్ల వ్యయంతో తొలివిడతగా నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామ కృష్ణ మంగళవారం ఎంఎల్ఏను కలిసి ఆహ్వానించారు. ఆయిల్ ఫామ్ సాగు తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు బాల కృష్ణ, కళ్యాణ్, నాగబాబు, చీమకుర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికుల డిమాండ్లను తీర్చాలి



**బూర్గంపాడు జూలై 18 (మనం న్యూస్):** పారిశుధ్య కార్మికుల డిమాడ్లను పరిష్కరించాలని బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యంలో అందరినీ పర్మినెంట్ చేస్తామన్నారు. 12 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కన్వీనర్ పలక ఆదిలక్ష్మి మాట్లాడుతూ బిఎస్పి పార్టీతోనే కార్మికుల బతుకులు మారుతాయని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్ మాట్లాడుతూ అరకొర జీతాలిచ్చి,అనారోగ్యబారిన పడినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అందుకే రాబోయే ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక పార్టీలన్నింటినీ ఓడించి, ఏనుగు గుర్తుకు ఓటేసి బిఎస్పి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ, మహిళా కన్వీనర్ పలకా ఆదిలక్ష్మి , జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేషు, ఈసీ నెంబర్ కొప్పుల రాంబాబు, సోషల్ మీడియా ఇన్చార్జి పొడుతూరి రవీందర్ ప్రసాద్, మండల నాయకులు కణితి రాజు, కనుక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రాంత అభివృద్ధికై నిత్యం పోరాడుతున్న ఎంఎల్ఏపై విమర్శలా..

## టిపిసిసి సభ్యులు బూడగం శ్రీనివాస్



**భద్రాచలం, జూలై 18 (మనం న్యూస్):** భద్రాచలం ప్రాంత అభివృద్ధి నిత్యం పోరాడుతున్న ఎంఎల్ఏ పొదెం వీరయ్యపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రాచలం అభివృద్ధిపై స్థానిక అధికార పార్టీ నాయకులకు,మంత్రికి గాని చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ భద్రాచల ప్రాంతానికి ఇచ్చిన హామీలపై ఏ రోజైనా ముఖ్యమంత్రి నీ కలిసి 100 కోట్లు, 1000 కోట్లు నిధులు విడుదల చేసి భద్రాచలం ప్రాంతం అభివృద్ధి చేయాలని అడిగారా.? అన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి విడిపోయిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలపాలని, భద్రాచల భద్రాచలం ప్రాంతానికి ఇస్తానన్న అభివృద్ధి నిధులను విడుదల చేయాలని అనేక పర్యాయాలు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన వ్యక్తి ఎమ్మెల్యే పొదెం వీరయ్య అని గుర్తు చేశారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో తిరిగి కలపాలని రాష్ట్రపతి ని,గవర్నర్ స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య కలిశారని, దానికి మీరు చేసింది ఏంటి.! అని ప్రశ్నించారు. ఉన్న పంచాయతీని మూడు పంచాయతీలుగా విడగొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకి ఇవ్వాల్సిన నిధులను నిలిపివేసి భద్రాచలం ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటుంది మీరు కాదా అని ప్రశ్నించారు. 100 కోట్లు,1000 కోట్లు హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టటం అబద్ధపు హామీలు ఇవ్వడం స్థానిక ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాబట్టే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవలసి వచ్చిందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రామలయ అభివృద్ధి కి, భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్ని పోరాటాల కైన, ఎన్ని ఫిర్యాదులైన చేసేందుకు తాము సిద్ధమేనని తెలిపారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపితే దానిమీద కూడా బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తూ అవాకులు చవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తేనే కదా, వారు విధుల్లో చేరి అపరశుభ్రంగా మారిన భద్రాచల ప్రాంత పురవీధులను శుభ్రం చేసేది....లేకపోతే బిఆర్ఎస్ నాయకులు ఏమైనా శుభ్రం చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, దొడ్డిపట్ల సత్య లింగం,సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుదీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాడారి ప్రదీప్,రాస మల్ల రాము,నిట్ట రాజు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు పందాల సరిత, ఒంగోలు దేవకి,గౌరి తదితరులు పాల్గొన్నారు.

# 2013 పునరావాస చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

## ఆర్డీవో కు అశోక్ నగర్ కొత్త కాలనీ గోదావరి ముంపు బాధితుల వినతి

## బలవంతంగా ఖాళీ చేస్తే సహించేది లేదు-సిపిఎం



**భద్రాచలం, జూలై 18( మనం న్యూస్ ):** అశోక్ నగర్ కొత్త కాలనీ కరకట్ట వద్ద పక్కా ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్న 18 కుటుంబాలకు చెందినవారు 2013 పునరావాస చట్టం ప్రకారం నష్టపరిహారం ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ వరద ముంపు బాధితులు భద్రాచలం ఆర్డీవోకి వినతి పత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ జిల్లా అధికారులతోటి మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోదావరి వరద ముంపు బాధితులు మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలోని 18 మంది కుటుంబాలకు చెందిన తాము పట్టా భూమిలో పక్కా ఇండ్లు నిర్మించుకొని గత 25 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, నేడు గోదావరి ముంపు పేరుతో ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వకుండా ఖాళీ చేసి ప్రభుత్వమిచ్చే గృహాలకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారని ఇది సరైనది కాదని వారు అన్నారు. గత కొన్ని ఏండ్లుగా కాయ కష్టం చేసుకుంటూ సొంత స్థలాలలో లక్షల రూపాయలు ఖర్చుతో పక్కా ఇండ్లు నిర్మించుకున్న తమకు 2013 పునరావాస చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గత 25 ఏళ్ల కాలంలో కాలనీలో సిమెంటు రోడ్లు, స్కూల్ బిల్డింగు, కరెంటు లైన్లు, మంచినీటి పంపులు మొదలగు మౌలిక సౌకర్యాలు కల్పించారని, ఇప్పటికిప్పుడు ఖాళీ చేసి ప్రభుత్వం ఇచ్చే గృహాలకు వెళ్లాలంటే ఎలా సాధ్యమవుతుందని వారు వాపోయారు. సొంత స్థలాలలో పక్కా ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్న తమను బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే మాకు చావే శరణ్యమని తమ ఆవేదనను వెల్లుబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, శాఖ కార్యదర్శి డి. సతీష్, ముంపు బాధితులు గోవర్ధన ఝాన్సీ, యర్రం శెట్టి పూర్ణ, సెట్టిగారి సరోజినీ, ఏ. శ్రీదేవి, లంబు రమణ, కర్నాటి సత్యవతి, కందుల జ్యోతీ, ఉమ్మారెడ్డి కళావతి తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఎం సంఘీభావం

## సమ్మెను ఉధృతం చేయండి : పోతినేని



**కూసుమంచి ,జులై 18 ( మనం న్యూస్) :** కూసుమంచి మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి రమణా రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ , రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను ఉధృతం చేయాలని కార్మికులను కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నలగాటి ప్రవీణ్ . జంగిల్ వెంకట్ నారాయణ. పిట్టల వీరయ్య .నలగాటి ఉపేందర్. గోపి ముత్తయ్య. గోపె బిక్షం. కొక్కిరేణి గురవయ్య .శ్రీను .గంజి నాగేశ్వరరావు .తదితరులు పాల్గొన్నారు

# ఇది ఎక్కడి న్యాయం!

**ఇంటి యజమాని పైనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదా**

**తల్లి ఆలనా పాలన మాత్రం చూడదు కానీ తల్లి ఆస్తి కావాలంటున్న కూతురు....**

**తల్లి బతికుండగానే ఇల్లు నాదే అంటూ బెదిరిస్తున్న కూతురుకి కొందరు నాయకులు మద్దతు**

**ఎస్సీ కాలనీ 12వ వార్డులో తల్లికి చెందిన ఇంటిని ఆక్రమించుకోవడానికి చూస్తున్న వృద్ధురాలి కూతురు**

**డాక్యుమెంట్ ప్రకారమే హక్కు లేనిపక్షంలో కోర్టుకెళ్లండి అని చెప్పిన**

**ఎస్హెచ్ఓ ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్**

**తనకు న్యాయం చేయాలని అంటున్న కోరుతున్న వృద్ధురాలు చిన్నమ్మాయి**




**మధిర,జూలై18(మనం న్యూస్):** మధిర ఎస్సీ కాలనీకి చెందిన మోరే చిన్నమ్మాయి అనే వృద్ధురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. వృద్ధురాలి కూతురు గద్దల ఆశీర్వాదం తమ అమ్మ ఇల్లు తనకు రాసింది అంటూ పత్రాలను సృష్టించి తల్లిపై పోలీస్ స్టేషన్లో రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసేందుకు గద్దల ఆశీర్వాదం వెళ్లగా ఐపీఎస్ ట్రైన్ అధికారి అవినాష్ కుమార్ ఇంటికి సంబంధించిన ఆధారాలను పరిశీలించగా గత కొన్ని సంవత్సరాలుగా మోరే చిన్నమ్మాయి అనారోగ్య కారణంగా మంచాన పడటంతో కోడలు భూషమ్మ తనను చూసుకుంటూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పు చేసింది. ఇంతకుముందే తన బాగోగులు చూసుకుంటూనా భూషమ్మకు సర్వహక్కులు ఉంటాయని చిన్నమ్మాయి తన ఇల్లు కోడలకు రాసి ఇచ్చింది. ఈ విషయమై భూషమ్మ హక్కులు పొందినాటి నుండి మధిర మున్సిపాలిటీలోని తన పేరుపై నమోదు చేయించుకొని (ప్రతి సంవత్సరం ఇంటి పన్ను, ప్రతినెల కరెంట్ బిల్లు), ఆ ఇంటి పై సర్వహక్కులను పొంది ఉండగా అత్త చిన్నమ్మాయి ఆరోగ్యం మరీ క్షయణించడంతో ఇంటిని అమ్మి వైద్యం వేయించాలని నిర్ణయించుకుని ఆ ఇంటి ఆమ్మేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో గద్దల ఆశీర్వాదం ఆ ఇల్లు తనదని తనకే అన్ని హక్కులు ఉంటాయని పోలీస్ స్టేషన్ను ఆశ్రయించింది. మధిర ఎస్ హెచ్ ఓ ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ ఇరు వర్గాల పత్రాలను పరిశీలించిన పిదప పత్రాల ప్రకారం న్యాయంగా ఇల్లు మోరే చిన్నమ్మాయి తన కోడలు రాసి ఇవ్వడంతో తన కోడలకే చెందుతుందని ఈ విషయంపై గద్దల ఆశీర్వాదాన్ని కోర్టులో తేల్చుకోవాల్సిందిగా సూచించారు.

తల్లిదండ్రులు బతికి ఉండగా కొడుకులు గాని, కూతుర్లు గాని ఆస్తిని తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని తల్లిదండ్రులను చూడని పక్షంలో అటువంటి రిజిస్ట్రేషన్లు కూడా రద్దు చేయించుకోవచ్చు అని న్యాయవ్యవస్థలు చెబుతున్నా కూడా బతికున్న తన అమ్మకు ఎటువంటి సేవలను అందించకుండా ఆస్తి మాత్రమే కావాలంటూ గద్దల ఆశీర్వాదం తన తల్లి అయిన చిన్నమ్మాయి ఇళ్లను కొందరు నాయకుల అండదండలతో ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుంది. కన్నతల్లి ఆలనా పాలన చూడని గద్దల ఆశీర్వాదం తన తల్లి ఆస్తిని కాజేయాలని చూస్తున్న ఆమెకు మద్దతుగా కొందరు నాయకులు ఏమి ఆశించి వస్తున్నారో ప్రజలే గమనించాలి అని బాధితురాలు వాపోతున్నారు. ఈ విషయంలో అత్త ఆలనా పాలన చూస్తూ వైద్యం చేస్తూ ఆమెకు అండగా నిలిచిన కోడలు మోరే భూషణమ్మకు మద్దతుగా న్యాయం కోసం ఎక్కడికైనా వస్తాం అంటూ విరిగిపోవు వారు మద్దతు తెలియజేస్తున్నారు. పోలీసు వారు ఈ విషయంలో న్యాయాన్ని పరిశీలించి వృద్ధురాలైన చిన్నమ్మాయికి న్యాయం జరిగే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎస్ ఆర్ గార్డెన్ పై నోటీసులు ముమ్మాటికీ కక్షపూరితమే

**– రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు**

**– కొత్తగూడెంలో పొంగులేటి యువసేన నాయకుల నిరసన**

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 19 (మనంప్రతినిధి):** ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ పై నోటీసులు ముమ్మాటికీ కక్షపూరితమేనని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, పొంగులేటి యువసేన నాయకులు తాండ్ర నాగబాబు స్పష్టం చేశారు. మంగళవారం తాండ్ర నాగబాబు నాయకత్వంలో ఎస్సార్ గార్డెన్ పట్ల ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు . ఈసందర్భంగా తాండ్ర నాగబాబు మాట్లాడుతూ, 2014వ సంవత్సరంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తే , నేడు ఈ ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో ఎన్ ఎస్ పి భూమి కలిసి ఉందనే ఆరోపణలతో , ఎన్ఎస్పి అధికారులు, చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని అన్నారు. ఈ ఫంక్షన్ హాల్ నిర్మించే సమయంలో ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతో నిర్మాణం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొంగులేటి శీనన్న పై కక్ష సాధింపుచర్యలను చేపడుతుందని ఇట్టి చర్యలకు భయపడేది లేదని అన్నారు. ఎస్ ఆర్ గార్డెన్ నిబంధనలకు అనుగుణంగా నిర్మించడం జరిగిందని దానిని సర్వేల పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఇబ్బంది పెట్టే విధంగా ఈ తెలంగాణ ప్రభుత్వం చర్యలు ఉన్నాయని, ఈ చర్యలకు అభిమానులు ఎవరూ సహించేది లేదని, ఈ ప్రభుత్వ వైఖరిని ఎండ కట్టారు. పార్టీ మారారనే అక్కసుతో ఈ విధమైనటువంటి



దిగజారుడుచర్యలు చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోకపోతే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పొంగులేటి అభిమానులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కళ్ళుండి చూడలేని ఈ గుడ్డి ప్రభుత్వ చర్యలకు నిరసనగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు నల్లటి గుడ్డతో కళ్ళకు కంతల కట్టుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రామ్ లక్ష్మణ్, మారెడ్ల నరసింహారెడ్డి, రావూరి వీరభద్రం, పంతంగి రామకృష్ణ, బేతం శ్రీను, గుంపుల కొమరయ్య, క్రాంతి, చందు, కదిర్, గంపల చంద్రమ్మ, సావిత్రి, ముత్యాల రాణి, స్వర్ణ భాయ్, బేతం వెంకటేశ్వర్లు, రాజు మరియు పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల సమ్మె

## అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం

**నేలకొండపల్లి జూలై 17(మనం న్యూస్ ):** నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావంగా అఖిల పక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం యస్ కే రహీమ్ తుల్లా అధ్యకతన జరిగినది. ఈసందర్భంగా సిపిఐ నేలకొండపల్లి మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని



అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ యమ్ యల్ ప్రజాపందా నాయకులు సివై పుల్లయ్య, టిడిపి మండల నాయకుడు గోకినేని శీతారాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలకూరి నాగరాజు, సీఐటీయు నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

**– ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు**



**మరిపెడ, జూలై 18(మనం న్యూస్):** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పిల్లల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోలం మాత్రలు వేయాలని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అన్నారు. మంగళ వారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో చిన్న పిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం చేపట్టవలసిన చర్యలపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎం లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ధన్సింగ్, సీడీపీవో శిరీష, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**తొర్రూర్ జూలై 18 (మనం న్యూస్):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు అన్ని డివిజన్ కేంద్రాల్లో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు తొర్రూర్ డివిజన్ కేంద్రంలో యూఎస్పీసీ తోరూర్ డివిజన్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదుపరి జరిగిన సమావేశంలో యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు ఏ మురళీకృష్ణ, పి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం, ఓ పి ఎస్ ను పునరుద్ధరించడం . పిఆర్సి కమిషన్ వేసి మధ్యంతర భ్రుతిని వెంటనే ప్రకటించడం. కేజీబీవీ, గురుకుల టీచర్ల రెగ్యులరైజ్ చేయడం. ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి. ఐటి మినహాయింపును పెంచాలి. 317 జీవో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూర్ లో ఈరోజు బైక్ ర్యాలీ ద్వారా ప్రభుత్వం పై నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, వి నరేందర్ ,కొలుపుల శ్రీనివాస్, కొండ నాగమల్లయ్య, కుంట కొమ్ము బిక్షపతి, సూరం ఉపేందర్ రెడ్డి, సైదులు, యాకయ్య ,వంశీకృష్ణ ,దర్గయ్య ,తిరుమలేష్ ,రమేష్, వెంకటేశ్వర్లు, రవీందర్ వేణు కుమార్ స్వామి, విజయ్, సురేష్, రంజిత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నిరసనలు తెలియజేశారు.

# నకిలీ విత్తనాలు ఇచ్చిన వ్యవసాయ పరిశోధన కేంద్రం

**– పంట నష్టపోయిన రైతు – పట్టించుకోని అధికారులు**



**మధిర,జూలై18(మనం న్యూస్):** మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం లో తీసుకున్న విత్తనాలు సరిగా లేవని, మొక్కల పెరుగుదల లేదని పంట దిగుబడి లేదని ఖమ్మంపాడుకు చెందిన దొండపాటి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తాను వ్యవసాయ పరిశోధన కేంద్రంలో తీసుకున్న పెసర విత్తనాలు నాణ్యంగా లేక పోవడంతో ఆ పంటను తీసివేసి వేరే పంటను వేయవలసిన పరిస్థితి వచ్చింది అన్నారు. వేలకు వేలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని శాస్త్రవేత్తలను పంటలను పరిశీలించమన్న పరిశీలనకు రావడం లేదని రైతు ఆరోపిస్తున్నారు.

# కరెంటుపై రేవంత్ కూతలు మానుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

దీంతో పంటలుబాగా పండి, రైతులు సంతోషంగా ఉన్నారని, రైతుల పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో భూముల విలువలు పెరిగి రైతుల ఆత్మగౌరవం పెరిగిందని, భూముల విలువలు పెరిగాయని, అమ్మేవారే లేకుండా పోయారని, అలాగే రైతుల ఆత్మగౌరవం పెరిగిందని కొనాలన్నా ఎకరం కోట్లల్లో, గజలు లక్షల్లో ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు.. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక వ్యాఖ్యలపై మండి పడ్డారు. తీవ్రంగా విమర్శించారు. తమ అనుభవాలను పంచుకున్నారు. కేవలం 3 గంటల పాటు కరెంటు చాలు అనడం అవగాహన రాహిత్యం అన్నారు. ఒక గంటలో ఒక ఎకరం పారడం కూడా సాధ్యంకాదన్నారు.

# తాలిపేరుకు భారీగా వరద నీరు

**(మొదటి పేజీ తరువాయి)**

మేరకు ఏఈ లు ఉపేంద్ర, శ్రీనివాస్ ప్రాజెక్టు వద్దకుచేరుకొని వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాలిపేరు ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చడంతో దిగువ లోతట్టు దోసెలపల్లి మీదుగా ప్రాజెక్టు వరకు ఉన్న రహదారి మీదకు వరద నీరు పోటోత్తే అవకాశం ఉందని . దిగువనున్న పగిడి వాగు ఎగువ నుండి వస్తున్న నీరు ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు మళ్లీ మునుగుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదలు నుంచి ఇంకా లోతట్టు గ్రామాల ప్రజలు తేరుకోక ముందే తాలిపేరులోవరద ఉద్ధృతి భారీగా వచ్చే సూచనలు కనిపిస్తుండటంతో ఆందోళన కలిగిస్తోంది. తాలిపేరు ప్రాజెక్టుకు వరద భారీగా వచ్చి చేరడంతో లోతట్టు గ్రామాలైన జీ.దండుపేట, కేశవాపురం,గొంపెనగూడెం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలియజేసారు.